నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 09 డిసెంబరు 2024 పేజీలు 8

# చేనేత హస్త కళలను ప్రోత్సహించాలి

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ .వెంకటేష్

**కర్నూలు, మేజర్ న్యూస్ :** చేనేత కళాకారులను, హస్తకళలను, కళాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక నంద్యాల చెక్ పోస్ట్ నందు కళాభారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత, హస్తకళల వస్తు ప్రదర్శన శాలను ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ఈరోజు ప్రారంభించారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కళాకారుల కళకు వెలకట్టలేమని, వారు తయారు చేసిన వస్తువులను కొనుగోలు చేసి ప్రతి ఒక్కరు వారిని మిగతా 6లో



ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ.వెంకటేష్

## రసాభాసగా
# జడ్పీ సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

- జడ్పిటీసీలు వర్సెస్ ఎమ్మెల్యేలు
- వాటర్ స్కీమ్‌లో 40 శాతం లెస్ టెండర్ పై స్పష్టత ఇవ్వాలి
- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్
- గత ప్రభుత్వాలలో పంచాయతారాజ్ వ్యవస్థ నిర్వీర్యం
- ఎమ్మెల్యేలు పార్థసారథి,గిత్త జయ సూర్య

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం వైసీపీ జడ్పీటీసీలు వర్సెస్ ఎమ్మెల్యే వాదనలతో అసెంబ్లీ సమావేశాన్ని తలపించేలా సాగింది. పంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతుండగా జడ్పీటీసీ సభ్యులు జోక్యం చేసుకొని ఎమ్మెల్యేపై వాగ్వివాదానికి దిగారు. ఆదివారం కర్నూలు జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్యం, పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ శాఖ అంశాలను అజెండాలపై సమావేశం నిర్వహంచారు. సమావేశానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, కర్నూలు జేసీ బి.నవ్య, జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డిప్యూటీ సీకే వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ వాటర్‌స్కీమ్‌లలో 40శాతం లెస్ రీ టెండర్ల ప్రక్రియపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీల విషయంలో ఆన్‌లైన్‌లో సమస్యలను సాకుగా చూపకుండా రైతులకు తగు న్యాయం చేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ గత సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారా లేదా సమాధానం రాకపోతే వాటిపై ముందుగా మాట్లాడాలని సభ్యులకు మిగతా 2లో



ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి



నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

## రేషన్ షాపుల పై
# విజిలెన్స్ దాడులు

నగరంలోని వివిధ షాపుల పై గత రెండు రోజులుగా విజిలెన్స్ అధికరులు దాడులు నిర్వమిస్తున్నారు. దాడులకు భయపడి రేషన్ షాపు డీలర్లు ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసి వెళ్లిపోగ ఎండియూలు బియ్యాన్ని పంపిణీ చేయకుండా వాహనాలను కూడా ఎక్కడో చోట పెట్టి పరారౌతున్నారు.ఈ సంఘటన పై సూర్య ప్రత్యేక కథనం..

- ఫరారౌతున్న డీలర్లు
- బియ్యం వేయకుండా పారిపోతున్న ఎండియూలు
- స్పందించని సివిల్ సప్లై అధికారులు

**కర్నూలు,క్రైం మేజర్‌న్యూస్ :** రేషన్ మాఫియాను కట్టడి చేసేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత నాలుగు రోజుల క్రితం కాకినాడ పోర్టులో అక్రమంగా రేషన బియ్యం తరలిపోతున్నాయని స్వయంగా వెళ్లి బియ్యంతో వెళ్లుతున్న షిప్‌ను సీజ్ చేసే విధంగా చర్యలు చేపట్టారు.అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలోని రేషన్ షాపు డీలర్ల పై ,ఎండియూల పై చర్యలు తీసుకొనేందుకు జిల్లా కలెక్టర్,విజిలెన్స్ ,సివిల్ సప్లై అధికారులు దాడులు నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారు. 1వ తేది మొదలైనప్పటి నుండి ఇప్పటి వరకు విజిలెన్స్ అధికారులు జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించి పలు ప్రాంతాలలో మిగతా 2లో




విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించడంతో షాపును డీలర్లు తెరిచిపెట్టి పారిపోయిన దృశ్యం

# రైతు బజారులో రాజకీయం

ఆదోని ప్రజల రైతు బజార్లో రాజకీయం మొదలైంది. సామాన్య, పేద ప్రజలకు, వ్యాపారస్థులకు అన్ని విధాలుగా ఉపయోగపడే రైతు బజార్ నిర్మాణానికి గ్రహణం పట్టింది. నాటి వైసీపీ పాలనలో పునాదుల దాక పుంజుకున్న రైతు బజారు భవన నిర్మాణాలు మారిన కూటమి ప్రభుత్వంతో అసలుకే కుంటు పడినట్లు కనిపిస్తోంది. పట్టించుకోవాల్సిన పాలకులు, అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుతో రైతు బజారు నిర్మాణం ఆదోని ప్రజలకు కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది.

6లో



నిలిచిపోయిన రైతు బజార్

# డిసెంబరు 26 లోగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్,టిడిపి కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** డిసెంబర్ 26వ తేదీలోపు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ కర్నూలు పార్లమెంటు అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా టీడీపీ సమన్వయ కమిటీ మిగతా 2లో

# రసాభాసగా జడ్పీ సర్వసభ్య సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

సూచించారు. అజెండా అంశాలపై నిర్దిష్టంగా స్పష్టంగా మాట్లాడాలని సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అజెండాలోని అంశాలపై ఆయా శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు తమ నివేదికలు ఇచ్చారు. అనంతరం ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు నిధులు మంజూరు చేయకుండా నిర్వీర్యం చేసిందని విమర్శించారు. తమ కూటమి ప్రభుత్వం ఇచ్చిన నిధులు సర్పంచులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా సర్పంచుల ఖాతాకు 15వ ఫైనాన్స్ నిధులను రెండు దఫాలు నిధులు సర్పంచుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. అయితే ఈ నిఋధులను గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన పనులకు వినియోగించుకొని దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. జిల్లాలో 8వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు



మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మెన్ పాపిరెడ్డి

పెండింగ్‌లో ఉన్నాయని, సంబంధితాధికారులు ఆ సమస్యను త్వరగా పరిష్కరించి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తగిరి సూర్య మాట్లాడుతూ వాటర్ స్కీమ్లో జరిగిన అవినీతి అక్రమాలకు పాల్పడుతూ 40శాతం లెస్ రీటెండర్ ప్రక్రియను రద్దు చేసి, ఆ కాంట్రాక్టర్ల జాబితాను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై గత సమావేశం దృష్టికి తెచ్చామని, విజయవాడలోని ఈఎన్‌సీ ఆఫీస్‌కు వెళ్లి ఫిర్యాదు చేశామని, దానిపై ఇప్పటి వరకు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాష

ఎలాంటి సమాధానం రాలేదని మండిపడ్డారు. కొత్తపల్లి మండలలలోని జానాలగూడెం పిచ్చెరువు తండాలకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చామని తమ ప్రభుత్వం చేసిన ఘనతగా చెప్పారు. పంచాయతీరాజ్ పరిధిలో వేస్తున్న రోడ్లను గ్రామాలకే కాక మండలాలకు కూడా కనెక్ట్ చేయాలని కోరారు. కో-ఆపరేటివ్‌సొసైటీలో నిర్మించిన గోడౌన్‌లను రైతులకు ఉపయోగపడేలా చూడాలని కోరారు. అనంతరం పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ తమ నియోజకవర్గంలో రోడ్లు గుంతలు పడి అధ్వాన స్థితిలో ఉన్నాయని, పంచాయతీరాజ్ నుంచి బీటీ డ్యామేజ్ రోడ్లకు నిధులు ఏమైనా కేటాయించాలని కోరారు. అనంతరం జడ్పీటీసీ సభ్యులు మాట్లాడారు.

– నందికొట్కూరు మండలం బ్రహ్మణకొట్కూరు గ్రామంలో జడ్పీ హైస్కూల్ బాలుర వసతి గృహానికి సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేశారని దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ దుకాణం తొలగించకపోతే విద్యార్థులు తల్లిదండ్రులు ఆత్మహత్య నేనే చేసుకోవడానికి సిద్ధమయ్యే పరిస్థితి ఉందని నందికొట్కూరు జడ్పీటీసీ షేక్‌కలీమున్నీసా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి స్పందిస్తూ విచారించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

– సి.బెళగల్ మండలంలో ఇసుక రీచ్ నుంచి వచేచ సెస్సు ఆదాయంలో మండల అభివృద్ధికి కేటాయించాలని ఎంపీపీ మునెప్ప, జడ్పీటీసీ గిరిజోన్



సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు జెడ్పిటిసిలు ఎంపీటీసిలు

కోరారు. ఎంపీటీలకు జీతాలు ఇవ్వడం లేదని, కూటమి ప్రభుత్వమైన జీతాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

– పాఠశాలలో టీచర్ల కొరత కారణంగా విద్యార్థులు చదువులో వెనుకబడుతున్నారని, టీచర్లను నియమించే వరకు కనీసం విద్యావాలంటరీనైనా ఏర్పాట చేసిన విద్యాబోధన కొనసాగించాలని కొత్తపల్లి జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి సమావేశం దృష్టికి తీసుకవచ్చారు.

అనంతరం సరవ్వభ్య సమావేశంలో జడ్పీ తీర్మానాలను సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కురువ కార్పొరేషన్ చైర్మన్, పంచాయతీరాజ్ ఎస్ఈ వి.రామచంద్రారెడ్డి, ఆర్‌డబ్ల్యుఎఊస్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్ఈ ఉమాపతి, పిఆర్‌ఏఈలు మద్దన్న, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి వరలక్ష్మి, డీపీవో భాస్కర్, ఆయా శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

## డిసెంబర్ 26లోగా సభ్యత్వ నమోదు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు కేఈ శ్యామ్‌కుమార్, బొగ్గుల దస్తగిరి, నియోజకవర్గ ఇన్‌చార్జిలు వీరభద్రగౌడ్, రాఘవేంద్రరెడ్డి, చైర్మన్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాన్వి దేవేంద్రప్ప, కర్నూలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్ హాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 26న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 1,90,073 సభ్యత్వాలు చేయించడం జరిగిందన్నారు. డిసెంబర్ 26వతేదీ వరకు సమయం ఉందని ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టి సభ్యత్వాలు ఎక్కువ చేయించాలన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త ఖచ్చితంగా సభ్యత్వం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## పీకలబెట్టా గ్రామంలో శ్రీశ్రీ అంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కార్తీక మాసం పర్వదినం సందర్భంగా పెద్దకడుబూరు మండల పరిధిలోని పీకలబెట్టా గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ ఆంజనేయస్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రోజున ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్థానిక అంజినేయ స్వామివారిని పుష్పరథం పై ఉంచి మేళాతాళలతో గ్రామంలోని పురవీదుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లి అనంతరం యథాస్థానంలో ఉంచారు. ఆదివారం రోజున ఉదయం 8 గంటల నుంచి 9 గంటలు వరకు స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమతమ మొక్కులను తీర్చుకున్నారు. గ్రామ పెద్దలు సర్పంచ్ రాలు మూలింటిలక్ష్మి. మూకిరెడ్డి. వైస్ ప్రెసి డెంట్ నాగరాజు. ఈరన్న. మాజీ సర్పంచ్ మూలింటి ఈరన్న. అంజినయ్య. తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రేషన్ షాపుల పై విజిలెన్స్ దాడులు

(మొదటి పేజీ తరువాయి)

వారి పై కేసులు నమోదు చేస్తున్నారు.అయితే ఈ సమాచారాన్ని గుట్టుపప్పుడు కాకుండా నిర్వహిస్తున్నారు.దీంతో బెంబేలెత్తిన డీలర్లు వాళ్ళకు మిగిలిపోయే బియ్యాన్ని ముందుగానే బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు.ప్రజలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని ఎండియూలు పంపిణీ చేయకుండా వాహనాలను వదిలేసి వెళ్లుతున్నారు.దీనికి కారణం లేకపోలేదు. ప్రజలకు పంపిణీ చేయాల్సిన బియ్యాన్ని ప్రజల వద్దకు వెళ్లి పంపిణీ చేసే సమయంలో బియ్యం,చెక్కెర కందిబ్యాళ్లు పంపిణీ చేయకుండా దానికి తగ్గ డబ్బులు ఇవ్వడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. వీటిని ప్రజలకు పంపిణీ చేయకుండా డబ్బులు ఇచ్చేసి వాటిని అక్కడిక్కడే ప్రజల నుండి కొనుగోలు చేసి బ్లాక్ మార్కెట్‌కు తరలించి ఎక్కువ ధరకు అమ్ముకొని పొమ్ము చేసుకోవడం ఆనవాయితీగా మార్చుకున్నారు. కానీ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దీని పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో విజిలెన్స్ దాడులు నిర్వహిస్తుండడంతో గతంలో విధంగా కొనుగోలు చేసిన అమ్ముకోనే పరిస్థితి లేకపోవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ నిలిచిపోతుంది.

**విజిలెన్స్ దాడులతో బెంబేలెత్తుతున్న డీలర్లు, ఎండియూలు :** తగ మూడు రోజులుగా విజిలెన్స్ అధికారులు జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు కర్నూలు నగనరంలోని వన్‌టూన్ బుధవారపేట ప్రాంతాలలో దాదాపు 20 రేషన్ షాపుల పై దాడులు చేసి రేషన్ షాపులో తక్కువగా ప్రజా పంపిణీ సరుకులు ఉండడంతో కొందరి పై కేసులు నమోదు చేశారు.అదే విధంగా ఇద్దరు ఎండియూల పై కూడా కేసులు నమోదు చేయడంతో మిగితా రేషన్ షాపుల ఎండియూలు సరుకులను ప్రజా పంపిణీ చేయకుండా తమ వాహనాలను ఎక్కడికక్కడే వదిలేసి వెళ్లుతున్నారు.

**స్పందించని సివిల్ సప్లై అధికారులు :** ప్రజలకు అందాల్సి బియ్యం ప్రజలకు అందకపోవడం ఒక వంతైతే ..రేషన్ షాపుల పై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించే సమాచారాన్ని కూడా ముందుగా గుట్టు చప్పుడు



విజిలెన్స్ దాడులు జరుగాతాయన్న ముందస్తు సమాచారంతో రేషన్ షాపు మూతవేసిన దృశ్యం

కాకుండా డీలర్లకు,ఎండియూలకు సివిల్ సప్లై అధికారులు సమాచారం అందించడంతో దాడులు నిర్వహించే సమయానికి డీలర్లు,ఎండియూలు తమ షాపులను మూతవేసి,వాహనాలను వదిలేసి వెళ్లిపోతున్నారు.దీంతో విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించడానికి వెళ్లి షాపులు మూతపడి ఉండడంతో




రేషన్ పంపిణీ వాహనాన్ని రహదారి పై వదిలేసిన దృశ్యం

వెనుతిరిగి వస్తున్నట్లు సమాచారం.ఈ తరుణంలో ఆదివారం విజిలెన్స్ అధికారులు వన్ టౌన్‌లోని కొన్ని షాపులకు తనిఖీల నిమిత్తం వెళ్లగా షాపుల డీలర్లకు ముందస్తు సమాచారం అందడంతో షాపులు మూత పెట్టినారు. అయిన విజిలెన్స్ అధికారులు షాపుల వద్దకు వెళ్లి షాపుల డీలర్లకు ఫోన్లు చేసిన డీలర్ల ఫోన్లు స్విచ్‌ఆఫ్‌లు ఉండడంతో 2వ నెంబర్ షాపును తాళం పగులగొడతామని అదే ప్రాంతంలో ఉన్న వేరే డీలరుకు సమాచారం అందించడంతో అతను స్పందించి 2వ నెంబర్ షాపు డీలర్ వద్దకు తన ఎండియూను పంపించి తాళం అడగగా తన వద్ద లేదంటూ ఎండియూ వద్ద ఉందని చేప్పడంతో ఎండియూను అడగగా నేను వేరే పనిలో ఉన్నానని తాళం చెవి వేరే మనిషికి ఇచ్చి పంపించినట్లు సమాచారం.విజిలెన్స్ అధికారులు తనిఖీలకు రాగా డీలరు కానీ,ఎండియూ కాని రాకుండా వేరే వారికి తాళం చెవి ఇచ్చి పంపడం విడ్డూరంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.విజిలెన్స్ అధికారులు దాడులు చేయక ముందే సివిల్ సప్లై అధికారులు సమాచారం అందించి డీలర్లను,ఎండియూలను కాపాడానికి ప్రయత్నించడం కొసమెరుపు..

ప్రజలకు అందాల్సిన బియ్యాన్ని తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న డీలర్లు,ఎండియూల పై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ,సివిల్ సప్లై అధికారులు స్పందించి ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే..

# బాష, దూదేకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ముస్లీం మైనార్టీలకు చెందిన బాష, దూదేకులను, క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చి వారి సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని దూదేకుల సంఘం మాజి చైర్మన్ డాక్టర్ బాబన్, నాయకులు కల్లూరి పెద్దమస్తానయ్యలు కోరారు. ఆదివారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో దూదేకుల సంఘం నాయకులు కెపిమస్తానయ్య ఆధ్వర్యంలో దూదేకులు, బాషల సంఘం సమావేశాన్ని నిర్వహించారు. బాష, దూదేకులను ఎస్సీ జాబితాలో చేర్చడం వల్ల ప్రతి కుటుంబం బాగుపడుతుందని, వారి సంక్షేమాభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ విషయాన్ని ప్రభుత్వాలు ఆలోచించాలని కోరారు. దూదేకుల, బాషలు ఎలాంటి ఉపాధి లేక ఆర్థికంగా వెనుకబడి కుటుంబ పోషించుకొనే స్థోమతలేక దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిని ఎస్సీ జాబితాలో చేర్చడం ద్వారా రిజర్వేషన్‌లు వర్తించి అన్ని రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అన్ని కుటుంబాల్లో వెలుగులు నింపే ప్రభుత్వాలు బాష, దూదేకుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వాలు అందించే పథకాలను, హక్కులను సాధించుకునేందుకు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని , దూదేకుల, బాష కుటుంబాల ముందు తరాలకు మేలు చేకూరేలా పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దయ్య, అబ్దుల్‌రజాక్, సాహెబ్, మాలిక్, ఖాజా హుశేన్, మౌలాలి, శాలుబాష, ఇస్మాయిల్, మల్లస్వామి, టైలర్ హుశేన్, పెద్దస్వామి, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



దూదేకుల సంఘం నాయకుడు కెపి మస్తానయ్యను సన్మానిస్తున్న దృశ్యం

# జొన్నగిరిలో అట్టహాసంగా కబడ్డీ పోటీలు ప్రారంభం


యూనిఫామ్ అందజేస్తున్న దృశ్యం

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో దస్తగిరిస్వామి ఉరుసు సందర్భంగా ఆదివారం కబడ్డీ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను టీడీపీ నాయకులు మిద్దె వెంకటేష్‌యాదవ్, సంఘాల బాలన్న, లక్ష్మణస్వామి, సర్పంచ్ ఓబులేసు, విద్యాకమిటీ చైర్మన్ మిద్దె రవికుమార్‌యాదవ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జొన్నగిరి సాంఘిక సంక్షేమ వసతి గృహంలోని క్రీడాకారులకు విద్యాకమిటీ చైర్మన్ రవికుమార్‌యాదవ్ ఉచిత యూనిఫామ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మిద్దె వెంకటేష్‌యాదవ్ మాట్లాడుతూ నేటి ఓటమి రేపటి విజయం అవుతుందన్నారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు. దస్తగిరయ్య స్వామి ఉరుసుకు వచ్చే భక్తులకు వినోదం కలిగించేందుకు కబడ్డీ పోటీలను నిర్వహించామన్నారు.

# సమస్యలు తెలిపితే పరిష్కరిస్తాం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర ప్రజలు తమ కాలనీల్లో నగర పాలక సంస్థకు సంబంధించిన స్థానిక సమస్యలను తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తామని కమిషనర్ ఎస్.రవీంద్రబాబు తెలిపారు. ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుంచి నగర పాలక కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తీసుకొని ఫిర్యాదు చేయవచ్చన్నారు. అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, తద్వారా ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు వీలవుతుందన్నారు. నగర ప్రజలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.

## చికెన్ వ్యర్థాలను

# నగర పాలక వాహనాలకే ఇవ్వాలి


ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో ఉన్న చికెన్, మాంసపు దుకాణదారులు తప్పనిసరిగా తమ దుకాణాల్లో వెలువడే వ్యర్థాలను నగర పాలక వాహనాలకే ఇవ్వాలని నగర పాలక ప్రజారోగ్య అధికారి విశ్వేశ్వరరెడ్డి అన్నారు. చికెన్ వ్యర్థాల నిర్వహణ కోసం టెండర్ వేసింతవరకు తప్పనిసరిగా ఈ వాహనాలకే ఇవ్వాలన్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరైనా ప్రైవేటు వాహనాలకు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వారి షాపు ట్రేడ్ లైసెన్స్‌ను రద్దు చేస్తామన్నారు. వ్యర్థాలను సేకరించే వాహనాలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మాంసపు దుకాణదారులకు నగర పాలక సంస్థకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# మద్దిలేటిని బి.సి రాజారెడ్డి పరామర్శ

**బనగానపల్లె, మేజర్‌న్యూస్:** బనగానపల్లె నియోజకవర్గ పరిధి లోని కోవెలకుంట్ల మండలం టీడీపీ అధ్యక్షుడు అమడాల మద్దిలేటిని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి పరామర్శించారు. అమడాల గ్రామానికి చెందిన మద్దిలేటి ఇటీవల శుభకార్యంలో పాల్గొని తిరిగి వస్తుండగా కారు ప్రమాదం లో గాయపడ్డాడు. వారిని నంద్యాల ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సురేష్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

## బైక్ అదుపు తప్పి

# ఇద్దరు యువకులకు తీవ్రగాయాలు


గాయపడిన ద్విచక్ర వాహనదారుడు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ :** మండలంలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై మదార్‌పురం - వెల్దుర్తి మార్గమధ్యలో కర్నూలుకు వెళ్ళే దారిలో బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీ కొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర రక్తగాయాలైయ్యాయని 108 సిబ్బంది పైలట్ ఉస్మాన్‌భాష తెలిపారు. ఇందులో ఒక వ్యక్తి తలకు బలమైన గాయం అయిందని, అతని పేరు విష్ణువర్ధన్‌రెడ్డి, మరొక వ్యక్తి పేరు రాజశేఖర్ ఇద్దరిది కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీకి చెందిన వారిగా తెలిపారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పైలెట్ ఉస్మాన్‌భాష, ఈఎంటి ఖాదర్‌భాషలు తెలిపారు.

# క్రైమ్ స్పాట్

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై

# పోలీసు డ్రోన్ కెమెరాతో గట్టి నిఘా


పోలీసుల అదుపులో నిందితులు

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ జె.బాబుప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు పట్టణంలో నేర నివారణే లక్ష్యంగా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని కర్నూలు 4వ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని షరీన్‌నగర్, వక్కెరవాగు, ఆర్టీసీ బస్టాండు ప్రదేశాల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరా ద్వారా గట్టి నిఘా ఉంచారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 19మందిని కర్నూలు ట్రాఫిక్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, 4వ పట్టణ ఎస్ఐ గోపినాథ్, ట్రాఫిక్ ఆర్ఎస్ఐ హుసేన్ పాల్గొన్నారు.

# బతుకు దెరువుకో వలస వెళ్లిన ఇంట్లో చోరీ

## కూతురు పెళ్లి కోసం దాచిన రెండు తులాల బంగారు చోరీ


బీరువాలోని సామాను చిందరవందరగా పడిన దృశ్యం

**గోనెగండ్ల, మేజర్‌న్యూస్ :** గోనెగండ్లలోని కురువ వీధిలో గుర్తు తెలియని దొంగలు గత బుధవారం చోరికి పాల్పడ్డారు. బాధితులు పులకుర్తి రంగస్వామి, పులకుర్తి ఈరమ్మ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఫిర్యాదు చేశారు వారు అందించిన సమాచారం మేరకు గోనెగండ్ల కు చెందిన పులకుర్తి రంగస్వామి, ఈరమ్మలు వలసలు వెళ్లి బతుకు జీవనం సాగించేవారు . అయితే వారికి ఒక కూతురు. ఒక కుమారుడు ఉన్నారు. కూతురుకు పెళ్లి చేయాలని తలచి, వలసవెళ్లి కూడబెట్టుకున్న డబ్బుతో రెండు తులాల బంగారు కొని ఇంట్లో ని బీర వాలో దాచి ఉంచారు. అయితే పెళ్లి ఖర్చులకు డబ్బు సంపాదించేందుకు గాను గత నెల 22 వతేదిన తెలంగాణాలో నల్గొండ జిల్లా కు వలస పోయారు. అయితే ఇంటి పక్కన తన రంగస్వామి అన్న ఇల్లు కూడా ఉంది. ఈ నెల ఐదో తేదిన రంగస్వామి అన్న రంగస్వామి ఇంటిని గమనించగా తలుపులు బద్దలు కొట్టి బీరువాను పగులగొట్టి నట్టు గమనించాడు. దీంతో ఐదో తేదిన రంగస్వామికి తన ఫోన్ చేసి మీ ఇంట్లో దొంగతనం జరిగిందని సమాచారం ఇవ్వడంతో రంగస్వామి నల్గొండ నుంచి ఆరో తేదిన గోనెగండ్లకు వచ్చాడు. దొం గతనం జరిగి విదానంను తన బంధువులతో మాట్లాడి ఆదివారం గోనెగండ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేటు సీఐ గంగాధర్ తెలిపారు.


బీరువాను పగల గొట్టిన దొంగలు

# సురేష్ మృతి బాధాకరం : బి.సి రాజారెడ్డి


సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె మండల పరిధిలోని ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చెందిన సురేష్ అకస్మిక మరణం బాధాకరమని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి విచారం వ్యక్తం చేశారు. వస్త్ర వ్యాపారం నిమిత్తం సురేష్ విజయనగరం జిల్లా పాలూరు వెళ్లగా ఈ నెల 5వ తేదీన ఉదయం కరెంటు షాక్‌కు గురై అకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ఇల్లూరు కొత్తపేట గ్రామానికి చేరుకొని సురేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.




# నాటుసారా అమ్మడం చట్టరీత్య నేరం

**నందికొట్కూరు, మేజర్‌న్యూస్ :** నాటుసారా అమ్మడం, వండడం చట్టరీత్య నేరమని దీనిని వదిలేసి సన్మార్గం లో ఉపాధి చూసుకోవాలని నిలిషికారి కాలనీ వాసులకు నందికొట్కూరు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అవగాహనా కల్పించారు . ఆదివారం ఉదయము నందికొట్కూర్ పట్టణం లోని నిలిషికారి పేట లో నంద్యాల జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు, ఆత్మకూర్ డిఎస్పి ఉత్తర్వుల మేరకు నందికొట్కూర్ టౌన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి అధ్వర్యం కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అందులో భాగముగా 31 ప్లాస్టిక్ డ్రమ్ములలో వున్న 1000 లీటర్ల ఊటను ధ్వంశం చేసి డ్రమ్ములను పగుల కొట్టి, 60 లీటర్ల నాటుసారాయిని షికారి లౌజి అను వ్యక్తి దగ్గరనుండి నాల్గు బిందెలలో స్వాధీనం చేసుకొని , కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపరిచారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎస్ ఐ లు చంద్ర శేఖర్, సురేష్ బాబు, మిడ్తూరు ఎస్ ఐ ఓబులేసు, క్యూఆర్టి టీం మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## వివాహ వేడుకల్లో పాల్గొన్న సిపిఐ, టీడీపీ నాయకులు



వధూవరులతో సిపిఐ, టీడీపీ నాయకులు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా ఏఎస్సైగా పని చేసిన గోవింద్ నాయక్ కుమార్తె వివాహ వేడుకల్లో సిపిఐ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కొలిమిగుండ్లలో జరిగిన ఈ వేడుకల్లో సిపిఐ జిల్లా నాయకులు రమేష్‌బాబు, టీడీపీ తూడిచెర్ల నాయకులు రాముడు, మాజీ ఏఎస్సై జయన్న, తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## టిడిపి సభ్యత్వంతో ప్రతి కుటుంబానికి వెలుగు



సభ్యత్వాలు చేస్తున్న రామదాసు గౌడ్

**దేవనకొండ, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబాని సభ్యత్వం వెలుగునిస్తుందని టిడిపి కర్నూలు పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి రామదాసు గౌడ్ అన్నారు.సభ్యత్వం నమోదులో భాగంగా ఆదివారం మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి సభ్యత్వాలు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడిపి పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరిని దృష్టిలో ఉంచుకొని వారికి అన్ని విధాలుగా అండగా నిలిచేందుకే ఈ సభ్యత్వాలు పెట్టడం జరిగిందన్నారు.సభ్యత్వం తీసుకోవడం వలన ఏదైనా ప్రమాదంలో మరణించిన వారికి 5లక్షలు సహజ మరణానికి 2లక్షలు అందించి కుటుంబానికి వెలుగునివ్వడమే ప్రధాన ధ్యేయమన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వాన్ని తీసుకుని కుటుంబానికి అండగా పార్టీకి అండగా నిలవాలని కోరారు.

## రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బెస్త పుట్ట శివ



బెస్త పుట్ట శివను అభినందిస్తున్న బెస్త సంఘం నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఏపీ సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సమాఖ్య రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నంద్యాలకు చెందిన బెస్త పుట్ట శివ నియమితులయ్యారు. ఆదివారం ఒక ప్రకటనలో పుట్ట శివ మాట్లాడుతూ విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి నూతన కమిటి కార్యక్రమంలో తనను జాయింట్ సెక్రటరీగా ఎన్నుకుని ప్రకటించినట్లు తెలిపారు. తాను నంద్యాల పట్టణ బెస్త సేవా సంఘం అధ్యక్షులుగా పని చేశానని తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బెస్త సేవా సంఘం సభ్యులు పుట్ట శివను అభినందించారు.

## ఘనంగా పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న శతక కర్త

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ పాఠశాలలో నటరాజ్‌స్వామి అధ్యక్షతన నల్లారెడ్డి శతకం అను పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శతక కర్త డాక్టర్ నల్లారెడ్డి రచించిన పుస్తకంలో భాష, సమాజం, సంస్కృతి, ఆధ్యాత్మికంకు సంబంధించిన అంశాలు ఎన్నో ఉన్నాయని ఈ పుస్తకం సంఘ సంస్కరణ, నైతికతకు సమాజ నిర్మాణానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వక్తలు హుసేనప్ప, రిటైర్డు తహశీల్దార్ శేక్షావలి, యువ రచయిత సద్దాం హుసేన్, శంకరప్ప ఆచారి, న్యాయవాది తాయన్న, అభినవ అన్నపూర్ణేశ్వరి సుజాతమ్మ, హనుమాన్ సింగ్, మునిస్వామి, కృష్ణమూర్తి, వీరభద్ర, ఎర్రిస్వామి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** బిసి బాలికల హాస్టల్ విద్యార్థులకు ప్లేట్లు ఫ్యాన్లు లైట్లు పాణ్యం నియోజకవర్గ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి పంపిణీ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. గౌరు జనార్దన్ రెడ్డి తల్లిదండ్రులు గౌరు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు తన సొంత నిధులతో ప్లేట్లు ఫ్యాన్ లైట్లు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా హాస్టల్ కు సంబంధించి ఏమైనా అవసరమైతే తనని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గోవిందరెడ్డి, వాణిజ్యవిభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి నాగిరెడ్డి, మండల నాయకులు రాంభూపాల్ రెడ్డి ఎస్సీ సెల్ నాయకులు ఏసేపు, మైనార్టీ నాయకులు అన్వర్, ఆయుబ్, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వపు విద్యార్థులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** 1998–1999 సంవత్సరం ప్యాపిలి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఆదివారం స్థానిక పాఠశాల నందు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి పూర్వపు విద్యార్థులు తరలివచ్చారు. అనంతరం ఉపాధ్యాయులు టివి.రమేష్, సామ్రాజ్యలక్ష్మి, కృష్ణవేణమ్మ, విశాలాక్షి, అటెండర్ మహమ్మద్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు మండల ఎంఈఓ వెంకటేశ్వర్‌నాయక్, కడితం ప్రతాప్‌రెడ్డి, నారాయణ, నరేంద్ర, జైపాల్‌రెడ్డి, జయకృష్ణ, గుడిపాడు ఓబులేసు, రాఘవరెడ్డి, నవీన్, హోంగార్డులు జక్కిరెడ్డి ఎల్లారెడ్డి, శ్రీనివాసులు, డిష్ బాలు, రాఘవేంద్ర, శశికుమార్, మల్లికార్జునఆచారి, అరుణ్‌కుమార్, చల్లా రఘు, మండలి రమణ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల ఎమ్మార్పీఎస్

## నూతన కమిటీలు ఎన్నిక



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పూడిచేర్ల, నన్నూరు, లొద్దిపల్లె గ్రామాలలోఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎంఎస్పి అధికార ప్రతినిధి కాశపోగు మాదిగ, ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ఆశపోగు పరమేష్ మాదిగలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓర్వకల్లు మండల ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు గుండమ్మయ్య మాదిగ నూతన కమిటీలకు ఇన్చార్జిలుగా వ్యవహరించారు. పూడిచేర్ల నూతన కమిటీ లో గ్రామ అధ్యక్షులు గా కె.నాగలింగం మాదిగ ఏకగ్రీవంగా ఎనుకోవడం జరిగింది అలాగే అధికార ప్రతినిధిగా కె.ప్రసన్నపాల్ మాదిగ.ప్రధాన కార్యదర్శిగా కె.విజయకుమార్ మాదిగ, అలాగే గ్రామ కార్యదర్శులుగా కె.రాముడు,జి. నాగరాజు లను ఎన్నుకున్నారు. నన్నూరు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ లో భాగంగా ఎమ్మార్పీఎస్ నన్నూరు గ్రామ అధ్యక్షులుగా కె. రామక్రిష్ణ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నుకోగా గౌరవ అధ్యక్షులుగా ఎన్. మౌలాలి, గ్రామ అధికార ప్రతినిధిగా యస్.శివ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శిగా యస్.నాగరాజు మాదిగ మరియు గ్రామ కార్యదర్శిలుగా ఎన్.వినోద్ మాదిగ జె.దాసన్న మాదిగ లను ఎన్నుకున్నారు. లొద్దిపల్లె గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా లొద్దిపల్లె గ్రామ అధ్యక్షులుగా పి.మహేష్ మాదిగ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అలాగే గ్రామ అధికార ప్రతినిధిగా పి.రంగా మాదిగ మరియు గ్రామ ప్రధాన కార్యదర్శిగా బి.రాజు మాదిగ , మరియు కార్యదర్శిలుగా ఏ. లక్ష్మన్న, యం.దానేలు మాదిగలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ శ్రీను మాదిగ, మండల నాయకులు మీదివేముల నారాయణ మాదిగ, పాలకొల్లు నారాయణ మాదిగ,బొగ్గుల మహేంద్ర బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

### అసంఘటిత కార్మికులకు

## సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అసంఘటిత కార్మికుల కోసం ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో మండల కార్యదర్శి జి శ్రీధర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు బి రాధాకృష్ణ మండల అధ్యక్షులు భవన నిర్మాణ సంఘం మండల నాయకులు వి సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు బ్యాంకు సౌకర్యం కల్పించాలని స్వచ్ఛభారత్ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు మంజూరు చేయాలని పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు రక్షణ కల్పించాలని స్థానిక పరిశ్రమల్లో మండలంలో ఉన్న యువతకు 75% ఉద్యోగాలు కల్పించాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కార్యదర్శి గా జి శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, ధనుంజయుడు,సరళ, సువర్ణ, కమిటీ సభ్యులుగా మద్దయ్య రాజు అశోక్ నాగభూషణం శేఖర్ మహబూబ్ బాషా నాగభూషణ్ నాయక్ శోభారాణి శ్యామలను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## మిలటరీ క్యాంటీన్ కోసం కృషి చేస్తా

### రంగనాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలో ఆదివారం జరిగిన నంద్యాల డివిజన్ మాజీ సైనికుల యూనియన్ ఎన్నికల్లో ప్రభుదాసు ప్యానల్‌పై రంగనాయకులు ప్యానల్ విజయం సాధించింది. అధ్యక్షుడిగా చిన్న రంగనాయకులు, ఉపాధ్యక్షుడిగా రామరాజు, సెక్రటరీగా గురువయ్య, ట్రెజరర్‌గా జయరావులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చిన్న రంగనాయకులు మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం, నంద్యాలలో మిలటరీ క్యాంటీన్ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.



ఎన్నికల్లో గెలిచిన చిన్న రంగనాయకులు ప్యానల్

### సీనియర్ ఎస్టీలుగా ఉన్న ఉపాధ్యాయులను పదోన్నతి ద్వారా

# హెడ్మాస్టర్లుగా నియమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయు సీనియర్ నాయకులు

**ఆదోనిరూరల్, మేజర్‌న్యూస్ :** సీనియర్ ఎస్టీలుగా ఉన్న ఉపాధ్యాయులను పదోన్నతి ద్వారా హెడ్మాస్టర్లుగా నియమించాలని రాష్ట్ర కౌన్సిలర్, అకాడమిక్ కమిటీ సభ్యులు మహాదేవప్ప పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్టీయుసీనియర్ నాయకులు సత్యన్న, ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బల్లేకల్లు మాట్లాడుతూ, పాఠశాలలో ఆపార్ లో ఉన్నటువంటి ఇబ్బందులను సరిదిద్ది అవసరమైతే పాఠశాల ఆవరణంలో మొబైల్ ఆధార్ సెంటర్లో ఏర్పాటు చేసి విద్యార్థుల యొక్క ఆధార్‌లో ఏర్పడిన ఇబ్బందులను సరిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం ఎస్టీయు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కార్యదర్శి గోపాల్, ఎస్టీయుజిల్లా ఆర్థిక కమిటీ సభ్యుడు రామాంజనేయులు, సుధాకర్, ఆర్థిక కార్యదర్శి శేక్షావలి, ఆదోని, కౌతాళం మండల నాయకులు ఆంజనేయ, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# 13 నుంచి గౌతమ మహాముని క్షేత్రంలో ఉత్సవాలు


దక్షిణ భారతదేశంలో ఎక్కడ లేని విధంగా కొండపై వెలసిన నవగ్రహాలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని లింగనేనిదొడ్డి గ్రామ సమీపంలోని గద్ద వాలిన గౌతమమహా మునికొండ క్షేత్రంలో ఈ నెల 13 నుంచి 15 వరకు జాతర ఉత్సవాలు ఘనంగా జరుగ నున్నాయి. 13న జాతర ఉత్సవాలు శ్రీమహాగణపతి పూజా కార్యక్రమా లతో ప్రారంభమవుతాయి. 14న వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 15న శ్రీతిమ్మగురుస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీమునిరంగస్వామి ఉత్సవ విగ్రహాలను లింగనేనిదొడ్డి రైల్వేస్టేషన్ నుంచి కొండపైకి ఊరేగింపు తీసుకవస్తారు. వెంటనే శ్రీతిమ్మగురుస్వామి రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం శ్రీదేవిభూదేవి సమేత శ్రీ మునిరంగస్వామి కళ్యాణోత్స వం నిర్వహించనున్నారు. రాత్రి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఇప్పటికే ఆలయ నిర్వహకులు జాతర ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయడంలో నిమగ్నమయ్యారు.


కొండపై వెలసిన శ్రీమునిరంగస్వామి ఉత్సవ విగ్రహం


బి.సి రాజారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

## ఎం.ఎస్ ఫంక్షన్‌హాల్‌ను ప్రారంభించిన బి.సి రాజారెడ్డి

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె పట్టణంలోని జి.ఎం టాకీస్ సమీపంలో ఏర్పాటు చేసిన ఎం.ఎస్ ఫంక్షన్‌హాల్‌ను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి ఆదివారంనాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ ఎం.ఎస్ ఫంక్షన్‌హాల్ అందరికీ సౌకర్యవంతంగా ఉంటుందని ఫంక్షన్‌హాల్ రూపొందించిన వారిని అభినందించారు. బనగానపల్లె పట్టణంలో ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేయడం శుభసూచికమన్నారు. శుభకార్యాలు నిర్వహించుకునేవారు ఈ ఫంక్షన్‌హాల్‌ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫంక్షన్‌హాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎం.ఎస్ ఫంక్షన్‌హాల్ యాజమాన్యం బి.సి రాజారెడ్డిని సత్కరించారు.

## విద్యార్థులకు డీఎస్సీ మెటీరియల్ పంపిణీ



మెటీరియల్స్ అందజేస్తున్న ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఇమాముల సంఘం ఆధ్వర్యంలో ఉర్దూ విద్యార్థులకు ఉచిత డిఎస్సీ 2024 మెటీరియల్‌ను టీడీపీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హఫీజ్ అంజద్‌బాషా సిద్ధికి ఆధ్వర్యంలో ఉర్దూ రచయిత అబ్దుల్ అజీజ్ తయారు చేసిన జికె కరెంట్ మెటీరియల్‌ను 19వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ మున్నా సొంత నిధులతో ప్రచురించి డిఎస్సీకి సిద్ధమవుతున్న ఉర్దూ విద్యార్థులకు స్థానిక కుబ్రా షాధీఖానాలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు అందుబాటులో లేని జనరల్ నాలెడ్జ్ ఉర్దూ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం హర్షనీయమని అన్నారు. నంద్యాలలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాల ఏర్పాటు చేసి మైనార్టి విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మిద్దె హుస్సేని, సాయిరాం, ఏపీ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు అంజద్ షరీఫ్, ఇబ్రహీం, షమీన్‌బాను, తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల గ్రామంలో రోడ్ల పూడిక పనులు

**కొలిమిగుండ్ల, మేజర్‌న్యూస్ :** కొలిమిగుండ్ల మండలం ఇటిక్యాల గ్రామంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటిక్యాల గ్రామ టీడీపీ నాయకుడు తోట శివారెడ్డి మరియు తోట పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఇటిక్యాల గ్రామంలో రోడ్ల పూడిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటిక్యాల గ్రామంలో రోడ్ల మరమ్మత్తులను ఎక్కడికక్కడ పూర్తి చేయాలని సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యమని తెలిపారు.


ఇటిక్యాల గ్రామంలో రోడ్ల పనులను పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

# బదిలీ అయిన పోలీసు అధికారులకు ఘనసన్మానం

### బండి ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ లో 14 మంది సిబ్బంది బదిలీ

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా బదిలీ అయిన పోలీస్ సిబ్బందికి ఆదివారం ఘనంగా సన్మానించారు.ఎస్సై జగన్మోహన్ ఆధర్వంలో బదిలీ అయిన సిబ్బందికి శాలువా వేసి పూలమాలలతో సన్మానించారు.గత కొన్ని సంవత్సరాలుగా బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 14 మంది అధికారులను వివిధ ప్రాంతాలకు సాధారణ బదిలీల భాగంగా ఉన్నతాధికారులు బదిలీ చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు. సిబ్బందికి సన్మానం అనంతరం ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల నిర్వహణలో పోలీస్ సిబ్బంది కృషి ఎనలేనిదని విధినిర్వహణలో బాధ్యతగా పనిచేసిన సిబ్బందిని మెచ్చుకున్నారు. ప్రజలకు సంబంధించిన సేవలే చిరస్థాయిగా నిలుస్తాయని బదిలీపై వెళ్తున్న సిబ్బందిని ఘనంగా వీడ్కోలు పలికారు. బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 14 మంది బదిలీ కావడం విశేషం. ఇందులో ముగ్గురు ఏ ఎస్సై లు, ముగ్గురు హెడ్ కానిస్టేబుల్లో, ఎనిమిది మంది కానిస్టేబుళ్ళు బదిలీ అయ్యారు. ఏఎస్ఐలు అక్బర్ ,వెంకటేశ్వర్లు, రీతా, హెడ్ కానిస్టేబుళ్లు లింగస్వామి ప్రసాద్ ,వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుళ్లు సుభాన్, శివలింగం ,వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, గంగారామ్, మహబూబ్ వలి,రమాప్రభ తదితరులు బదిలీ అయ్యారు.


బదిలీ ఉద్యోగులను సన్మానిస్తున్న ఎస్సై జగన్మోహన్

# వృద్ధులకు స్వెట్టర్లు పంపిణీ

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** అసలే చలికాలం దానికి తోడు వృద్ధాప్యం దానికి తోడు ఆ వృద్ధ మహిళలకు ఉన్న రేకుల షెడ్డు కూడా ఒకవైపు ఒరిగిపోయి అప్పుడో, ఇప్పుడో పడిపోయే పరిస్థితి ఉన్నందుకు ఆరుబయటే నివాసం కర్నూలు జిల్లా వెల్దుర్తి ఉర్దూ స్కూల్‌కు సమీపంలో ఇద్దరు వృద్ధుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. వారికి కొద్ది రోజుల క్రితం దుప్పట్లు పంచడానికి వెళ్ళినప్పుడు దుప్పట్లతోపాటు తమకు స్వెట్టర్లు కావాలని కోరడంతో ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి జర్నలిస్ట్ సంఘం అధ్యక్షులు షేక్ అమీర్‌భాష కుమారులు అర్షద్, అర్హన్‌లు తాము పొదుపు చేసుకున్న మొత్తంతో వారికి స్వెట్టర్లు కొని వెల్దుర్తి సేవా సమితి, హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షుడు హరిసింహనాయుడు చేతుల మీదుగా వారికి అందించారు. ఈ సందర్భంగా హరిసింహనాయుడు చిన్నారులను అభినందించారు. చిన్న వయస్సు నుండి ఇతరులకు సేవ చేసే గుణాన్ని అర్షద్, అర్హన్‌లు వారి తల్లిదండ్రుల నుంచి, చదువు చెప్పే గురువుల నుంచి నేర్చుకొని ఈ నిరుపేద వృద్ధుల బాధను అర్థం చేసుకొని ఈ నిరుపేద వృద్ధుల బాధను అర్థం చేసుకొని వారికి స్వెట్టర్లు కొనివ్వడం ఎంతో అభినందించతగ్గ విషయమని, అదేవిధంగా వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు అనవసరమైన ఖర్చులు తగ్గించుకొని సమాజానికి పనికొచ్చే మంచి పనులు చేయాలని కోరారు. ఎంతోమంది నిరుపేదలు ఎన్నో బాధలు పడుతున్నారని, ప్రతి ఒక్కరం మనకు ఉన్న దాంట్లో చిన్న సహకారం అందించడం వల్ల వారి బాధలను అందరం కలిసికట్టుగా ఉండి దూరం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్ సేవ సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు, బాల సేవా తత్పరుడు అర్హాన్‌లు పాల్గొన్నారు.


వృద్ధురాలకు స్వెట్టర్లు అందిస్తున్న హరిసింహనాయుడు, బాలుడు అర్హాన్‌లు

# మిత్రురాలికి చేయూతనందించిన స్నేహితులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామ నివాసురాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-1989 సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన మిత్రులందరూ కలిసి కొన్ని రోజుల క్రితం 35 సంవత్సరాల తరువాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఆ కార్యక్రమంలో తమ మిత్రురాలు తంబల రాజేశ్వరికి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్ర అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని తోటి మిత్ర బృందం కొంత నగదును సేకరించి తోటి మిత్రురాలు తంబల రాజేశ్వరికి రూ.20వేల నగదును ఆదివారం అందజేశారు. ఆమె ఆరోగ్యంగా త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని కోరుకున్నామన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు మాట్లాడుతూ 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు వెల్దుర్తి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి విద్యనభ్యసించామని, ఒకరినొకరం బంధువుల కంటే ఎక్కువగా ఆత్మీయ స్నేహితులుగా మారిపోయామన్నారు. ఒకరినొకరం అండగా నిలబడాలని, ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా మిత్రులందరం కలిసి కొంత సహాయం చేసి మిత్రురాలిని ఆదుకోవడం ద్వారా ఎటువంటి కష్టానైనా దాటవచ్చని ఐక్యమత్యంతో అందరం ఒకరినొకరు సాయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి పూర్వ విద్యార్థులు హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు, శ్యామల, సువర్ణ, భారతి, షేక్షావలి, బ్రహ్మానందరెడ్డి, బషీర్, అహ్మద్, పామయ్యయాదవ్, జయన్నఆచారి, ఖలీల్‌భాష, హరినాథ్, మల్లికార్జునరెడ్డి, పెద్ద రజాక్ తదితరులు తమ మిత్రురాలికి నగదు సహాయం అందించి ఆమెకు అన్నివేళలా అండగా ఉంటామని ఆమెకు భరోసానిచ్చారు.


మిత్రురాలికి ఆర్థికసాయం అందిస్తున్న తోటి మిత్రులు

# రైతు బజారులో రాజకీయం

- భవన నిర్మాణానికి గ్రహణం..
- ఎదురు చూపులు చూస్తున్న వ్యాపార రంగం..
- చేతులెత్తేసిన అధికార యంత్రాంగం



కౌన్సిల్ మీటింగ్ లో బాడుగదారులు అధికారులను నిలదీస్తున్న దృశ్యం

**ఆదోని మేజర్ న్యూస్ :** ఆదోని పట్టణంలో రైతు బజార్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ విలువ రూ.33.44కోట్లుగా ప్రభుత్వం ధర నిర్ణయించింది. 363 షాపులు నిర్మాణం జరగాల్సిన ఈ కాంట్రాక్ట్‌ను 2022 అక్టోబరు 14వ తేదిన అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. మొదటి అంతస్తులోని షాపులను 44మంది వ్యాపారులు వేలం ద్వారా దక్కించుకున్నారు. రూ.83లక్షలను వేలంలో వ్యాపారులు డిపాజిట్ చేశారు. మిగిలిన మొత్తాన్ని నాలుగు కంతులుగా వ్యాపారులు చెల్లించేలా అగ్రిమెంట్ చేశారు. మొదటి కంతుల్లోభాగంగా, 44మంది వ్యాపారులు రెండు కోట్ల 61లక్షలను చెల్లించారు. రెండవ కంతులను 2023 రెండు కోట్ల 61 లక్షలను వ్యాపారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల కాంట్రాక్టు రాజేంద్ర ప్రసాద్ అనే వ్యక్తి పొందారు. 2027 డిసెంబరు ఆఖరి నాటికి కాంప్లెక్స్ భవన నిర్మాణాలు పూర్తి చేసేలా ఒప్పందం కుదురించారు. వ్యాపారులు చెల్లించే డబ్బుతో పూర్తి చేయాల్సిన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు మందకొడిగా సాగుతున్నాయి. వైసీపీ ప్రభుత్వం హయాంలో పునాదులు దాక వచ్చి నిర్మాణాలు ఆగిపోయాయి.

**రైతు బజారుకు రాజకీయ రంగు :** ఆదోని పట్టణ ప్రజలకేకాకుండా సమీప గ్రామీణ ప్రజలందరికి ఉపయోగపడే రైతు బజార్‌కు రాజకీయ రంగు అంటుకొంది. నాటి ప్రభుత్వ హయాంలో మొదలైన కాంప్లెక్స్ నిర్మాణం నేటి ప్రభుత్వ హయాంలో రకరకాల మలుపు తిరుగుతోంది. ప్రతి నెల ఆదోని ప్రజల అభివృద్ధి కోసం జరిగే కౌన్సిల్ సమావేశంలో రచ్చను రేపుతూనే మార్చాలని జరుగుతున్న రచ్చతో కాంప్లెక్స్ నిర్మాణం కాస్తా ఆగిపోయింది. పాలక , ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య విభేదాలు రైతు బజార్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు గ్రహణంగా మారింది. కేవలం వ్యాపారుల డబ్బులతో కట్టాల్సిన షాపింగ్ కాంప్లెక్స్ కోసం పాలకులుఅనవసరమైన యాగిచేస్తున్నారనేవిమర్శలు వినిపిస్తున్నాయి. షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేయలేకపోతే కనీసం తాము కట్టిన డబ్బునైనా తమకి వాపాసు ఇవ్వాలని వ్యాపారులు ఇప్పటికే అనేకసార్లు మొరపెట్టుకున్నారు. ఆదోని ప్రజల కోసమే తాము ఉన్నట్లు గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు ఇప్పటికైనా మారాలని, రైతు బజార్ నిర్మాణానికి పూనుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**మున్సిపల్ కమీషనర్ కృష్ణ వివరణ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. 01.04.2024వ తేది ప్రభుత్వం విడుదల చేసిన జిఓ ప్రకారం 25 శాతం పూర్తికాని పనులను రద్దు చేయాలని ఆర్డర్‌ను జారీ చేసింది. అయితే రైతు బజార్ భవనం ఇప్పటి వరకు దాదాపు 8శాతం పూర్తయిందన్నారు. దీనిపై ప్రభుత్వానికి లేఖను పం పించానన్నారు. తదుపరి నిర్మాణ పనులు ప్రభుత్వ నిర్ణయం మేరకు జరుగుతాయని తెలిపారు.



కమీషనర్ కృష్ణ

# హమ్మయ్యా.. టమోటా రేటు దిగొచ్చింది..

**ఆటోలలో వందరూపాలయకు ఆరు కేజీలు**

**ఎమ్మిగనూరు మార్కెట్లలో 20 కేజీల బాక్స్ రూ.300**





**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గత నెల రోజులుగా చుక్కలు చూపిన టమోటా ధర గత నాలుగు రోజులుగా తగ్గు ముఖం పట్టింది. ఎమ్మిగనూరు మార్కెట్ లో శుక్రవారం 20 కేజీల బాక్స్ రూ. 350 నుంచి రూ. 300 వరకు ధర పలికింది. గ్రామీణ ప్రాంతాలాలో వ్యాపారులు వందరుపాలకు ఆరు కేజి ప్రకారం గ్రామ వీదుల్లో ఆటోలలో తిరిగి అమ్మకాలు జరుతున్నారు. ఒక్కసారిగా కిలో రూ. 50 నుంచి రూ.16 లకు ధర తగ్గడంతో ప్రజలు హమ్మయ్య టమోటా ధర తగ్గిందని ఊపిరి పీల్చుకుంటున్నారు. ఇప్పటి వరకు గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు మండలాలలో దాదాపు 200 ఎకరాల్లో టమోటా పంటను సాగు చేశారు. బావులు, బోర్ల కింద సాగు చేసిన పంట 15 రోజులలో మరో 200 ఎకరాలలోని పంట కోతకు వస్తుంది. దీంతో టమోటా ధర మరింత తగ్గవచ్చునని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గంలో ని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు రూరల్ ప్రాంతాలలో సాగు చేసిన టమోటా పంట ఎమ్మిగనూరు మార్కెట్ చేరుతుంది. ఏమైన ప్పటికి టమాట ధర తగ్గు ముఖం పట్టినట్లు తెలుస్తుంది.

# చేనేత హస్త కళలను ప్రోత్సహించాలి

(మొదటిపేజి తరువాయి..)

ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెద్ద పెద్ద షోరూంలలో వీటి విలువ ఎంతో ఎక్కువగా ఉంటుందని, అటువంటిది తయారీదారులే స్వయంగా ప్రదర్శనశాలలో అమ్ముకోవడం వల్ల ఎటువంటి ట్యాక్స్ లేకుండా ఎంతో తక్కువ ధరకు మనకు వస్త్రాలు, వస్తువులు లభిస్తున్నాయని అన్నారు. ఇటువంటి ప్రదర్శనశాలల వల్ల మన ప్రాంతం లో తయారయ్య వస్తువులే కాకుండా దేశ నలుమూలల నుండి నైపుణ్యం పొందినటువంటి కళాకారుల చేతులలో తయారైనటువంటి వస్తువులు మనకు అందుబాటులోకి వస్తున్నాయని టీజీ వెంకటేష్ అన్నారు. ధరలో కానీ మన్నికలో కానీ ఈ వస్తువులు ప్రతి సామాన్యునికి అందుబాటులో ఉన్నాయని, ఈనెల 19 వరకు ఉండే ఈ వస్తువు ప్రదర్శనశాలను కర్నూల్ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్, సత్యనారాయణ, కిషోర్, కృష్ణ, శ్రీరామ్, హుస్సేన్, మాజీ డిఎస్పి మహబూబ్ బాషా, నాగేశ్వర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్




బెల్టులు అందజేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని శ్రీలక్ష్మి హైస్కూల్‌లో ఆదివారం కర్నూలు కరాటే మాస్టర్ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30మంది బాలబాలికలు కరాటే మార్షల్ ఆర్ట్స్‌లో చక్కటి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రమేష్‌భాబు, ఎరుకల రాజు, డీవీఎంసీ మెంబర్లు రవిశాస్త్రి, ఈశ్వర్‌లు విద్యార్థులకు సర్టిఫికెట్లు, బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ రాఘవేంద్ర, ఠాగూర్, శంకర్, మహబూబ్‌బాష పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**– సిపిఐ నాయకులు**

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :**

సిపిఎం జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జీపుజాత నాయకులు నిర్వహించారు. జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల, బన్నూరు, తంగడంచ, మండ్లెం, తదితర గ్రామాల్లో జీపుజాత నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీ చేశామని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం జూపాడుబంగ్లా మండల కన్వీనర్ కర్ణ మాట్లాడుతూ నందికొట్కూరు నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రైతు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు కనీస వేతనం చట్టం, పంట పొలాలకు సాగునీరు, తదితర అంశాలపై మహాసభలలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో కేంద్ర కమిటి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ ఎంఏ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ప్రభాకర్‌రెడ్డి, ధనలక్ష్మి, జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్, తదితరులు హాజరై చర్చించనున్నట్లు తెలిపారు. నేడు జూపాడుబంగ్లా పట్టణంలో జరిగే మహాసభకు కార్మికులు, కూలీలు, రైతులు అందరూ హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, శివ, హరి, ఓబులేసు, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఊపిరితిత్తుల ఉచిత వైద్య శిబిరం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని డేనియల్ పురం గేట్ దగ్గర ఉన్న స్థానిక సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల సహకారంతో సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్నల నిర్వహణలో నంద్యాలలో ఆదివారం ఉచిత ఊపిరితిత్తుల జబ్బుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వైద్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, ఐఎంఏ రాష్ట్ర శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి,హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఊపిరి తిత్తుల నిపుణులు డాక్టర్ రవీంద్రనాథ్ అతిథులుగా పాల్గొని జ్యోతిప్రజ్వలనచేసిశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న వందలాది శిబిరాలు నిర్వహించి గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతంలో విశేషంగా సేవలు అందించారనికొనియాడారు. చలికాలంలో ఊపిరితిత్తుల జబ్బులు పెరిగే అవకాశం ఉండడంతో ఈ ప్రత్యేక వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ప్రముఖ ఊపిరితిత్తుల జబ్బుల నిపుణులు రవీంద్రనాథ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఈ శిబిరాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని అనేక జబ్బులు ప్రాథమిక దశలో గుర్తించడానికి అవకాశం ఏర్పడుతున్నదని, తద్వారా వారు మంచి చికిత్స పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ రోగులకు అవసరమైన ఖరీదైన పరీక్షలు కూడా ఉచితంగా చేసి అవసరమైనటువంటి మందులు అవసరం మైనన్ని రోజులు ఉచితంగా అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఈ ఉచిత వైద్య శిబిరాలు నిరంతరం కొనసాగిస్తామని ప్రకటించారు. శిబిరంలో దాదాపు 300 మంది రోగులను డాక్టర్ రవీంద్రనాథ్ ,డాక్టర్ హరినాథ్ రెడ్డి చూసి, అవసరమైన లక్ష రూపాయల విలువైన ఊపిరితిత్తుల పరీక్షలు, గుండె స్కానింగ్ పరీక్షలు చేశారు. 4 లక్షల రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఎన్ఐటిసి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ వివేకానంద రెడ్డి, లూపిన్, ఆల్కేమ్ ఫార్మా కంపెనీ ప్రతినిధులు శివ, విజయ్, ప్రవీణ్ ఆసుపత్రి సిబ్బంది అధిక సంఖ్యలో వచ్చిన రోగులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు




ఉచిత వైద్య శిబిర ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న డాక్టర్ రవి కృష్ణ

సూర్య



## ఉమ్మడి కర్నూలు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మెన్‌గా పి.షేక్షావలి రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఉమ్మడి కర్నూలు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మెన్‌గా శ్రీ గురురాజ స్కూల్ ఛైర్మెన్ పి. షేక్షావలి రెడ్డి,ప్రెసిడెంట్‌గా చిన్నపరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నంద్యాలలోని శ్రీగురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించి నూతన కార్యవర్గంను ఎన్నుకున్నారు. ఉమ్మడి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఛైర్మన్‌గా పి. షేక్షావలిరెడ్డి, ప్రెసిడెంట్‌గా బి.చిన్నపరెడ్డి కార్యదర్శిగా బాల మద్దిలేటి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రతినిధులు తెలిపారు. ఎన్నికల పర్యవేక్షణలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు కె.మధుసూదన్ రావు, కృష్ణమూర్తి,ఎన్నికల రిటైరింగ్ అధికారిడి.బాల హాజీ నంద్యాల జిల్లా బాలాజీ. డిస్టిక్ స్పోర్ట్స్అధికారిఎం.ఎన్.వి రాజు ఎన్నికల ప్రక్రియ కార్యక్రమంలో పాల్గొని జిల్లా బాల్ బ్యాడ్మింటన్ జనరల్ బాడీ సమావేశం విజయవంతంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు,పీఈలు తదితరులు పాల్గొన్నారు.



ఛైర్మన్‌గా పి. షేక్షావలి రెడ్డి




ప్రెసిడెంట్‌గా బి.చిన్నపరెడ్డి

## బాపులదొడ్డిలో శ్రీశ్రీ ఓబులాంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

స్వామి వారికి నైవేద్యం సమర్పించిన భక్తులు

భక్తులకు అన్నదానం పెట్టిన గ్రామస్తులు





**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కార్తీక మాసం పర్వదినం ఆఖరి రోజు సందర్భంగా మంత్రాలయం నియోజకవర్గం పెద్దకడుబూరు మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీశ్రీ ఓబుళయ్య అంజినేయస్వామికి ఆదివారం భక్తులు ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే శనివారంరోజున అధే గ్రామానికి చెందిన గౌళ్ళగోవిందరెడ్డి స్వగృహం నుండి భక్తులు నందికోలుసేవాతో స్వామివారి యొక్కవెండి ఆభర ణాలుతీసుకొని గ్రామంలో ఊరేగింపుగామేళతాళలతోను డప్పులు డ్రమ్స్‌లతోను ఊరేగింపుగా స్థానిక ఆలయం వద్దకు చేరుకున్నారు. అదేరోజున రాత్రి 10గంటలకు స్థానిక దేవాలయం వద్ద భక్తులకు భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం అక్కడ భజన కార్యక్రమాలు నిర్వహించడంజరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అధేవిధంగా ఆదివారం రోజున ఉదయం 8 గంటల సమయంలో భక్తులు తీసుకొచ్చిన 100కాగలతో కూడిన నైవేద్యము ను భక్తులు దేవాలయంచుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆతర్వాత శ్రీ శ్రీ ఓబుళయ్య స్వామి వారికి నైవేద్యం సమర్పించి తమ గ్రామంలోని ప్రజలు కలిసి సుఖసంతోషాలతోను. పాడి పంటలతోక క్షేమంగా ఉండేటట్టు చూడాలని భక్తులు తమతమ మొక్కులను తీర్చుకున్నారు. తదనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు.గ్రామ పెద్దలు. గౌళ్ళ గోవిందరెడ్డి. గ్రామ సర్పంచ్ చిన్న మాదేవ్ గవిగట్టు ఎంపిటిసి మాదేవమ్మ. బాపులదొడ్డి గ్రామ పెద్దలు కాసుల నర్సిరెడ్డి. మాజీ ఎంపిటిసి మహదే వ్.మాజీ సర్పంచ్ అయ్యప్ప. రామదాసు. సిద్ధగేరి నరసింహులు. గౌళ్ళహరిశ్చంద్ర. మాజీ డీలర్ మహదేవ్. ఉరుకుందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలపాడులో నేడు హెూలీ నేటివిటీ చర్చి ప్రతిష్ట

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో సోమవారం హెూలీ నేటివిటీ చర్చ్ ప్రతిష్ట దినం జరుగుతుంది. ఈ చర్చి ప్రతిష్ట 1893 డిసెంబర్ తొమ్మిదో తారీఖున అప్పటి మద్రాసు బిషప్ రైట్ రెవరెండ్ ఫ్రెడ్రిక్ జెల్ చేతుల మీదుగా ముత్యాల పడుకు మిషనరీగా వచ్చిన రెవరెండ్ రిచర్డ్ డిండి షెఫర్డ్ డీనరీ ఛైర్మన్ ముత్యాలపాడులో ప్రారంభించడం జరిగింది. నేటికీ 131 సంవత్సరాలు పూర్తి కావడంతో ఇప్పటి నంద్యాల డయాసిస్ బిషప్ రైట్ రెవరెండ్ జార్జి కొర్నేలీ గారిచే ప్రతిష్టా వార్షికోత్సవం నిర్వహించబడతాయని హెూలీ నేటివిటీ చర్చి ఫాదర్ రెవరెండ్ రాయ్ సంజీవరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రత్యేక ఆరాధనతో చర్చి ప్రతిష్ట ఆరాధనలు ప్రారంభమయ్యాయి. ఈనెల తొమ్మిదో తేదీన హెూలీ నేటివిటీ చర్చ్ ముత్యాలపాడు ప్రతిష్ట దినం ఘనంగా నిర్వహించబడతాయన్నారు. ఈ దేవాలయం 1884 సంవత్సరం నవంబర్ 27 ఇంగ్లాండ్ దేశంలోని క్రైస్తవ మిషనరీ గా ఆంధ్రప్రదేశ్‌లోని అప్పటికర్నూలు జిల్లా, చాగలమర్రి మండలం, ముత్యాలపాడు గ్రామంలో రెవరెండ్ డిండి షెఫర్డ్ పునా దివేసి 9 సంవత్సరాలు చర్చి నిర్మాణం చేప ట్టి 1893 డిసెంబర్ నెల 9వ తేదీన అప్ప టి మద్రాసు బిషప్ చేతుల మీదుగా ప్రతిష్ట చేయడం జరిగిందన్నారు. రాయలసీమలోనే మొట్టమొదటగా ముత్యాలపాడు లో ప్రతిష్ట చేయడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు చర్చిలో ఆరాధనలు జరుగుతున్నాయి. నేటికీ 131సంవత్సరాలు పూర్తి చేసుకోవడం జరిగిందని చర్చి ఫాదర్ రెవరెండ్ రెవరెండ్ రాయి సంజీవ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ప్రత్యేక ప్రార్థనలతోపాటు, రాత్రి దీపారాధన, నేడు ప్రతిష్టారాదన పవర్ అండ్ టీఎస్ ఐజక్ ప్రసన్న రావు కర్నూల్ వారిచే జరుగును, 9వ తేదీ సోమవారం గ్రామంలో ప్రదక్షిణతోపాటు ప్రతిష్ట ఆరాధన రెవరెండ్ డాక్టర్ పిఏ వరప్రసాద్ నంద్యాల అధ్యక్ష కండపు వైస్ ఛైర్మన్ చేతుల మీదుగా ప్రతిష్టా ఆరాధన జరుగుతుందన్నారు. ఈనెల 13న నంద్యాల అధ్యక్ష ఖండప్ ఇంచార్జిబిషప్ రైట్ రె వరెండ్ డాక్టర్ జార్జ్ కుర్నేలిచే ప్రత్యేక ఆరాధనలు నిర్వహించబడతాయని అని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీమణులందరూ హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



## విద్యార్థి దశలో మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థి దశలోనే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని న్యాయవాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. నగరంలోని కొండారెడ్డి బురుజు సమీపంలో కేఎంసీ పార్కు కాంప్లెక్స్‌లో ఆదివారం ఉచిత తైక్వాండో శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయవాధి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులను సాధన చేయించాలన్నారు. అప్పుడే ఏకాగ్రత, శ్రద్ధ పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వారికి ఇష్టమైన రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. అప్పుడే వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా జాయింట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, తైక్వాండో శిక్షకులు అజయ్, నందిని, అశ్విని, శ్రీలలిత, మల్లేష్, హరిక్రిష్ణ, విశ్వాసరావు పాల్గొన్నారు.




## గురువు ద్వారనే జ్ఞానం పొందడం సులభతరం



ప్రచారం నిర్వహిస్తున్న తైత సిద్ధాంత భగవద్గీత ప్రచారకులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:** గురువు జ్ఞానంకు గుర్తు గురువును ఎంత గౌరవించి విద్య పొందితే అంత జ్ఞానంను సలభతరంగా పొందవచ్చునని తైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కమిటీ సభ్యులు రంగస్వామి, శేఖర్, శ్రీను అన్నారు. ఆదివారం గోనెగండ్ల మండల పరధిలోని గాజులదిన్నె గ్రామంలో తైత సిద్ధాంత ప్రభోద సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు హిందు మతం యొక్క గొప్పతనంను సనాతన ధర్మంను, మార్గశిరం అంటే శిరం అంటే తల అని మార్గం అంటే దారి అని అర్థం తలలోనికి దారి ఉన్నది అని తెలుసుకోవాలి గురువు ద్వార జ్ఞానం ను పొందాలని వారు గుర్తు చేశారు. మార్గశిర మాసంలో తల నుంచి ఆత్మకు చేరు టకు సలభతరం అని వారు అన్నారు. మార్గశిర మాసంలో ప్రజలు దైవభక్తితో ఉండాలని సూచించారు. అనంతరం భగవద్గీత పుస్తకాలను గ్రామంలో భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బావన జగదీష్, మహేశ్వరి, రామమ్మ, ఆయమ్మ పాల్గొన్నారు.

## 14న గిరకబండి, 15న రాతిదూలం పోటీలు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లింగనేనిదొడ్డి గ్రామ సమీపంలోని గద్దవాలిన గౌతమ మహాముని కొండల్లో ఈ నెల 13వతేదీ నుంచి జరిగే ఉత్సవాల సందర్భంగా 14న గిరకబండి లాగు పోటీలు, 15న న్యూ కేటగిరి రాతిదూలం పోటీలను నిర్వహిస్తున్నట్లు స్థానిక టీడీపీ నాయకులు తలారి రాముడు, గుంత దేవేంద్ర తెలిపారు. ఈ పోటీలను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిగా రూ.50వేలు, 2వ బహుమతిగా రూ.40వేలు, 3వ బహుమతిగా రూ.30వేలు, 4వ బహుమతిగా రూ.20వేలు, 5వ బహుమతిగా రూ.15వేలు, 6వ బహుమతిగా రూ.10 వేలు, 7వబహుమతిగా రూ.5వేలు అందజేస్తున్నామన్నారు. అలాగే గిరిక బండి పోటీల్లో మొదటి బహుమతిగా రూ.20వేలు, 2వ బహుమతిగా రూ.15వేలు, 3వ బహుమతిగ రూ.10వేలు అందజేస్తున్నట్లు తెలిపారు.

## హెూరాహెూరీగా కొనసాగుతున్న బీవీ స్మారక క్రికెట్ టోర్నమెంట్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** శ్రీనీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మాజీమంత్రి బీవీ. మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ హెూరాహెూరీగా కొనసాగుతుంది. ఆదివారం మూడు మ్యాచ్‌లు జరిగాయి. మొదటి మ్యాచ్ ఎల్ఎల్బీ 11 వర్సెస్ లిటిల్ స్టార్ నాగలదిన్నె జట్ల మధ్య పోటీ పడ్డాయి. ఇందులో ఎల్ఎల్బీ 11 జట్టు గెలిచింది. రెండో మ్యాచ్ నాయక్ 11 వర్సెస్ ఫ్రీడమ్ 11 జట్లు తలపడ్డాయి. ఇందులో ఫ్రీడమ్ 11 జట్టు గెలిచింది. మూడవ మ్యాచ్ మాన్వి రెడ్ బ్యాక్స్ వర్సెస్ డిఆర్11 ఎమ్మిగనూరు జట్ల మధ్య పోటీ జరిగింది, ఇందులో మాన్వి జట్టు గెలిచింది. మొదటి మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ పట్టణ ఏఎస్ఐ కిష్టప్ప చేతుల మీదుగా అందించారు.మిగతారెండు మ్యాచ్లను టోర్నమెంట్ నిర్వాహకులు రంగస్వామిగౌడ్, భార్గవ్ యాదవ్,సురేష్ చౌదరి, దోమ భీమేష్, సోగనూరు రాఘవేంద్ర,సుధీర్, శంకర్ గౌడ్, హరి, నాయకులు రంగస్వామినాయుడు,వినోద్ గౌడ్,చెన్నపురం నాగరాజు, జిలాని, మసీదు పురం రాఘవేంద్ర తదితరులు అందజేశారు.



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేస్తున్న పట్టణ ఏఎస్ఐ కిష్టప్ప, ఆర్గనైజర్లు

## బాలికల సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి




విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** బాలికల సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ బాలికల కమిటీ కోరింది. ఆదివారం నగరంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న బాలికల సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. వాటిని పరిష్కారంలో అధికారులు విఫలమయ్యారాన్నరు. సంక్షేమ హాస్టళ్లు అపరిశుభ్రంగా ఉండటంలో విషపురుగులు సంచరిస్తున్నాయన్నారు. మెనూ ప్రకారం భోజనం అందించడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో కమిటీ నాయకురాలు సంయుక్త, రేవతి, తులసి, మౌనిక, అక్షయ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ఇరిగేషన్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలన వెంటనే చెల్లించాలని ఎపీ ఇరిగేషన్ ఎల్లెల్సీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామేశ్వరరెడ్డి, మగ్బుల్ బాషా, జిల్లా అధ్యక్షుడు ఆంజినయ్య, డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్లెల్సీఇరిగేషన్ సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ సంఘం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంప ఏం అధ్యక్షుడిగా గులామ్ వ్రదిన్, ప్రధానకార్యదర్శిగా ఉగ్రనరసింహులు, కోశాధికారిగా క్రిష్ణంనాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మాదన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా చంద్రశేఖర్, ఉపాధ్య కుడిగా వన్నురుస్వామి, మల్లికార్జున, తిరుమలేష్, గౌరవఅధ్యక్షుడిగా అంజినయ్య, సలహాదారుడిగా రామేశ్వరరెడ్డి, అసోషియేషన్ ప్రెసిడెంట్ గా పీరసాహెట్లు ఎన్నికయ్యారు.

సూర్య
సోమవారం | 09 డిసెంబర్ 2024

# ప్రతి మానవుడికి మార్గదర్శి భగవద్గీత

- ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఐ.శ్రీదేవి
- ముగిసిన భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు

**కర్నూలు కల్చలర్, మేజర్‌న్యూస్:** ప్రతి మానవుడికి భగవద్గీత మార్గదర్శి అని, ప్రతి మానవుడి జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎలా అధిగమించాలో భగవద్గీత తెలుపుతుందని, పరిపూర్ణ జీవితానికి భగవద్గీత ఎంతగానో తోడ్పడు తుందని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జిల్లా కో-ఆర్డినేటర్ ఐ.శ్రీదేవి అన్నారు. తిరుమల తిరుపతిదేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోనీ టీజీవీ కళాక్షేత్రంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆమె హాజరై మాట్లాడి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లలితత కళా సమితి,


మాట్లాడుతున్న పత్తి ఓబులయ్య

టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ బాల్యంలోనే ఇటువంటి విద్యను నేర్చుకోవడం వల్ల ధారణా శక్తి పెరుగుతుందన్నారు.

**పోటీలలో విజేతలు వీరే:** 6-7తరగతుల విభాగంలో ప్రథమ స్థానంలో జె.కృష్ణ, ద్వితీయ స్థానంలో పవన్‌కుమార్, తృతీయ స్థానంలో వీక్షశ్రీ, 8-9తరగతుల విభాగంలో ప్రథమస్థానంలో భువనశ్రీ, ద్వితీయ స్థానంలో శ్రీనిధి, తృతీయ స్థానంలో శ్రీనిత్య, 18ఏళ్లు పైబడిన విభాగంలో ప్రథమ స్థానంలో ఎం.సంగీత, ద్వితీయ స్థానంలో బి.అపర్ణ, తృతీయ స్థానంలో జి.శివన్న, 18ఏళ్లలోపు విభాగంలో ప్రథమ స్థానంలో బి.నాగశర్వాణి, ద్వితీయ స్థానంలో సి.తరుణి నిలిచారు. వీరికి ప్రథమ బహుమతిగా రూ.వెయ్యి, ద్వితీయ బహుమతిగా రూ.750, తృతీయ బహుమతిగా రూ.500ల నగదు, ప్రశంసపత్రాలను అందజేశారు. హాజరైన విద్యార్థులందరికీ శ్రీమద్రామాయణ సంగ్రం పుస్తకాలను ప్రోత్సహక బహుమతుగాలు అందించారు.


పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

భగవద్గీత పోటీలకు హాజరైన వారికి తరిగొండ వెంగమాంబసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పసుపులేటి నీలిమ ఆధ్వర్యంలో మహాప్రసాదం అందించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా హెచ్.సీతామహాలక్ష్మి, డాక్టర్ కర్నాటి చంద్రమౌళిని, జోషి సువర్ణ, అనంత అనిల్, డాక్టర్ ఎస్.దేవిదయానందసింగ్, జి.భానోజీరావు, ఎల్.శిరీష, సి.శ్రీకాంత్‌బాబు, పసుపులేటి నీలిమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, అధ్యాపకులు వరలక్ష్మి, గరుడాద్రి వనజకుమారి, ఎ.శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# దైవమార్గం ఎంతో గొప్పది

- శాసనసభ్యులు శ్యాం కుమార్
- షష్టి ఉత్సవాల్లో ఎమ్మెల్యే

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** దైవమార్గం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే కె.ఈ శ్యాం కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మద్దికెరలోని స్థానిక మద్దమ్మ కుంటపై వెలసిన శ్రీ సుబ్రమణేశ్వరస్వామి దేవాలయంలో మూడు రోజుల పాటు జరిగే షష్టి ఉత్సవాల్లోభాగంగా, మూడవ రోజు ఎమ్మెల్యే కె.ఈ శ్యాంకుమార్ స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం


ఎమ్మెల్యేను స్వామివారి శాలువతో సత్కరిస్తున్న ఆలయ నిర్వాహకులు

వేద పండితులు ఆలయ నిర్వాహకులు ఎస్వీ విజయ్ ప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో స్వామివారి శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దికెర మండలం నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# భూసమస్యలకు పరిష్కారం లభించేనా..?

- రీ సర్వే సమస్యలు పూర్తిగా పరిష్కరించకుండానే రెవెన్యూ గ్రామసభలా!
- ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ మిగులు భూముల సమస్యలు
- ఆన్లైన్ నమోదు కోసం అవస్థలు పడుతున్న రైతన్నలు



బండి ఆత్మకూరు మండల రెవెన్యూ కార్యాలయం

**బండిఆత్మకూరురూరల్, మేజర్‌న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో రైతుల భూ సమస్యలు పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించకపోగా ప్రస్తుత ప్రభుత్వం భూ సమస్యలు లేని గ్రామాలుగా ఉండాలని ఉద్దేశంతో రెవెన్యూ సదస్సులు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల భూ సమస్యలు ఆన్లైన్ నమోదు భూతగాదా లు హెచ్చుతగ్గులు వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా ప్రభుత్వం జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అలాగే కింది స్థాయి రెవెన్యూ సిబ్బంది భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో అందిన ఫిర్యాదుల ద్వారా శాశ్వతంగా పరిష్కరించాలని పలు సూచనలు జారీ చేసింది. ఇటీవల మండలంలో పలు గ్రామాలలో రీ సర్వే ద్వారా భూముల సర్వేలు నిర్వహించినప్పటికీ రెండు దఫాలుగా గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి రీ సర్వే తప్పులపై అర్జీలను స్వీకరించారు. గతంలో జరిగిన గ్రామ సభలో అర్జీల రూపంలో వచ్చిన సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించకపోగా మళ్లీ టిడిపి ప్రభుత్వం రీ సర్వే తప్పులపై గ్రామ సభలు నిర్వహించి రైతుల నుండి సమస్యలను స్వీకరించారు. మండలంలో 1147 పైగా ప్రజల నుండి వినతులు అందాయి.రి సర్వే పై వచ్చిన సమస్యలకు పూర్తిగా పరిష్కారం చూపకుండానే, ప్రభుత్వం మళ్లీ రెవెన్యూ గ్రామ సదస్సులు ద్వారా రీ సర్వేయేతర భూ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి సమస్యలను స్వీకరించేలా రెవెన్యూ సిబ్బందిని సన్నద్ధం చేసింది. కానీ రీ సర్వే పై వచ్చిన సమస్యలను పరిష్కరించకుండానే రెవెన్యూ సదస్సులను నిర్వహించడంతో ప్రజలు కొంతమేర వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు ఉదాహరణనే బండి ఆత్మకూరు-1 లో జరిగిన మొదటి రెవెన్యూ గ్రామ సదస్సు.మరోపక్క రరీ సర్వే పూర్తికానీ గ్రామాలలో మిగులు భూముల సమస్యలు ఏళ్ల కాలం నుండి సమస్యలకు పరిష్కారం లభించక తిట్టేసు కున్నాయి. మండలంలోని రీ సర్వే కానీ జి సి పాలెం గ్రామంలో తన పూర్వీకుల నుండి వచ్చిన ఆస్తిని 20 ఏళ్ల కిందట అధికారులు ఇష్టానుసారంగా ఆన్లైన్ చేయడంతో 10 ఏళ్ల నుండి అధికారుల దృష్టికి వివిధ రూపాలలో సమస్యను తీసుకొని పరిష్కారం కోసం కార్యాల యాల చుట్టూ తిరిగిన నేటికీ ఆ సమస్య పరిష్కారం గాక సంబంధిత రైతు అధికారుల జపం చేస్తుండడం విస్మయానికి కలిగిస్తుంది. భూ సర్వే రిపోర్ట్ ఇవ్వడానికి 8 సార్లు నోటీసులు జారి చేసి రెండేళ్లకు ఎంజాయ్మెంట్ రిపోర్ట్ ఇచ్చిన సర్వేయర్ అధికారు లు ,ఇప్పుడు ఆన్లైన్ నమోదు కోసం రెవెన్యూ కార్యాల చుట్టూ తిరుగుతూనే ఉండడం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.సర్వే నెంబర్ 391 లో తమ వారసత్వం వచ్చింది ఎకరా భూమి ఆన్లైన్ నమోదు కోసం గత కొన్నేళ్లుగా తిప్పలు పడుతున్న సంఘటన ఉదాహరణకు మాత్రమ ఇలాంటి మిగులు భూములు సమస్య లు మండల వ్యాప్తంగా అధికం గానే ఉన్నాయి. ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ గ్రామ సదస్సుల ద్వారా మిగులు భూము లకు శాశ్వతంగా పరిష్కరించేలా మండల రెవెన్యూ అధికారు లు తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.


రీ సర్వే పై అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు పాత చిత్రం


పోటీలను ప్రారంభిస్తున్న టీజీ వెంకటేష్

# క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తా

- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** జిల్లాలో క్రీడల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. నగరంలోని కిడ్స్ వరల్డ్ రోశయ్య కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం 7వ జిల్లా స్థాయి ఉషూ పోటీలను ఆయన ప్రారంభించారు. టీజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి ప్రభుత్వాలు నిధులు కేటాయిం చాలన్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందనలు తెలిపారు. రెఫరీలు గా సుధాకర్, చిన్నశ్రీనివాసులు, అనుమతీశ్వర్, నాగసులోచన, మధు, మేఘన వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో జిలాళ్ల ఉషూ సంఘం కార్యదర్శి టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రాఘవేంద్రస్వామి సన్నిధిలో
# కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** అశేష జనుల ఆరాధ్య దైవం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థం కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చలువ రాయస్వామి కుటుంబ సమేతంగా మంత్రా లయంకు ఆదివారం విచ్చేశారు. ఆయనకు మఠం సిబ్బంది ఆలయ సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికారు. ముందుగా ఆయన గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకున్నారు. రాఘవేంద్రస్వామిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మఠం పీఠాధిపతి శ్రీ సుభుదేంద్రతీర్థులు ఆయనకు శేషవస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఇచ్చి మెమోంటోతో ఆశీర్వాదించారు. ఆయన వెంట ఎస్.ఐ పరమేష్ నాయక్, మఠం సిబ్బంది ఉన్నారు.


కర్ణాటక మంత్రికి మెమోంటోతో సత్కరిస్తున్న మఠం పీఠాధిపతి

## గౌరు దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన
# టీడీపీ నాయకులు


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

**కల్లూరు, మేజర్‌న్యూస్:** పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి దంపతులకు టీడీపీ నాయకులు ఆదివారం వివాహ శుభాకాంక్షలు తెలిపారు. గౌరు స్వగృహంలో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమమంలో టీడీపీ నాయకులు పెరుగు పురుషోత్తంరెడ్డి, పెరుగు దుర్గా ప్రసాద్‌రెడ్డి, ఫిరోజ్, నాగముని, యశ్వంత్‌రెడ్డి, నాగరాజు, కొంగనపాడు వినోద్, మహేష్ ఆచారి, పెద్దయ్య, ఈరన్నగౌడ్ పాల్గొన్నారు.